www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
29 అక్టోబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD


తెలుగు దినపత్రిక



## మాధవ్ కు మతి భ్రమించింది

- ఆయనకు ఏపి ప్రభుత్వం వైద్యం చేయించాలి
- వల్లారపు శ్రీనివాస్ కుమార్

2



కేరళ సెంట్రల్ యూనివర్సిటీ

## వీసీ హెచ్ వి మృతి

కేరళ కాసర్‌గోడ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రస్తుత వీసీ, ఓయూ విశ్రాంత అధ్యాపకులైన ప్రొ.హరిపురం వెంకటేశ్వర్లు శనివారం తెల్లవారుజామున నగరంలో ఒక ప్రవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.తార్నాక లోని అయిన నివాసంలో పలువురు అయిన మృతదేహానికి నివాళులు అర్పించారు.

2





# ప్రతిపక్షాల పోరాటం డిపాజిట్ల కోసమే

గడపగడపకు అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించండి

ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో అంధకారమే

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు(రామచంద్రపురం)-విశాలభారతి**

అధికారంలో ఉన్న రాష్ట్రాలలో సంక్షేమ పథకాలు అమలు చేయడం చేతకాని ప్రతిపక్షాలు నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రజల కోసం మేమున్నామంటూ మేనిఫెస్టోలు ప్రకటించడం సిగ్గుచేటని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. దశాబ్ది కాలంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడపగడపకు వివరించి, బిఆర్ఎస్ పార్టీ విజయంలో కీలకపాత్ర పోషించాలని ఆయన కోరారు.శనివారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని లక్ష్మీ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ పార్టీ రామచంద్రపురం భారతీయ నగర్ డివిజన్ల విస్తృతస్థాయి సమావేశానికి శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణలతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం దశాబ్ది కాలంలో ఒకవైపు అభివృద్ధి మరో వైపు సంక్షేమ పథకాలను విస్తృతంగా అమలుచేసి ప్రతి ఒక్కరి ఆర్థిక అభ్యున్నతికి కృషి చేయడం జరిగిందని తెలిపారు. బీసీలను ముఖ్యమంత్రి చేస్తామంటూ బిజెపి పార్టీ ప్రకటన చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని విమర్శించారు. 60 ఏళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆర్థిక అసమానతలను తొలగించడంలో పూర్తిగా విఫలం చెంది నేడు పేదల సంక్షేమం కోసం పనిచేస్తామంటూ ప్రగలభాలు పలకడం వారి దుర్నీతికి నిదర్శనమని విమర్శించారు. రాబోయే 30 రోజులు ప్రతి కార్యకర్త సైనికుడి వలె పనిచేసి పార్టీ విజయానికి సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, టిఆర్ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, డివిజన్ల అధ్యక్షులు గోవింద్, పృథ్వీరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఐలేష్, సత్యనారాయణ, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా

## నిర్వర్తించాలి

- ప్రచార సరళి, ఎన్నికల వ్యయాన్ని నిశితంగా పరిశీలించాలి.
- నోడల్ అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ దిశానిర్దేశం.

5



## ఛలో తిరుపతి విజయవంతం చేయండి

రుపతి లోని శ్రీస్వామి హథీరాం బావాజీ మఠం సంరక్షణ కోసం నవంబర్ 10న,నిర్వహించనున్న ఛలో తిరుపతి విజయవంతం చేయాలని శ్రీ హథీరాం బావాజి మఠం పరిరక్షణ కమిటీ నేతలు మాజీ మంత్రి పి.జగన్ నాయక్, అమర్ సింగ్ తిలవాథ్

5



## పీర్జాదీగూడలో జోరుగా 'కాంగ్రెస్ పార్టీ' ప్రచారం

- 9,10,21 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలపై విస్తృత ప్రచారం
- పూర్తికాని ఎస్ ఎన్ డి పి పనులే బిఆర్ఎస్ వైఫల్యానికి నిదర్శనం.
- కాంగ్రెస్ పార్టీతోనే పీర్జాదిగూడ అభివృద్ధి సాధ్యం
- తుంగతుర్తి రవి,పీర్జాదిగూడ అధ్యక్షుడు.

మేడిపల్లి,విశాలభారతి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించేందుకు పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని 9,10,21వ డివిజన్ డివిజన్లలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ ప్రజలలో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు మద్దతు పెరుగుతుందని,అటు కెసిఆర్

..మిగతా | 2 | లో

## నర్సాపూర్ నుంచి బరిలో నిలుస్తా



- పార్టీ కోసం కష్టపడ్డా..నాకు.టిక్కెట్ ఇవ్వరా ?
- టికెట్ విషయంపై అధిష్ఠానం పునరాలోచించాలి
- బీఆర్ఎస్ కు, సునీతాలక్ష్మారెడ్డికి రాజిరెడ్డి కోవర్ట్
- మూడు రోజుల్లో నిర్ణయం తీసుకోకుంటే మా కార్యచరణ ప్రకటిస్తాం
- కాంగ్రెస్ నేత గాలి అనిల్ కుమార్

కాంగ్రెస్ పార్టీ కోసం ఏళ్ల తరబడి కష్టపడి పని చేస్తున్న తనకు టికెట్ ఇవ్వకపోవడం బాధకరమని ఆ పార్టీ మెదక్ పార్లమెంట్ ఇన్ చార్జి గాలి అనిల్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రెండో జాబితాలో తనకే టికెట్ వస్తుందని భావించిన గాలి అనిల్ కుమార్ టికెట్ రాకపోవడంతో శనివారం తన అనుచరులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేశానని, తనకు కాకుండా బీఆర్ఎస్ పార్టీకి, సునీతాలక్ష్మారెడ్డికి కోవర్ట్

..మిగతా | 2 | లో

vishalabharathi Telugu Daily
విశాల భారతి
తెలుగు దినపత్రిక
GREATER HYDERABAD
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
02
ఆదివారం,
29 అక్టోబర్ 2023
హైదరాబాద్



# నర్సాపూర్ నుంచి బరిలో నిలుస్తా

- పార్టీ కోసం కష్టపడ్డా..నాకు.టిక్కెట్ ఇవ్వరా ?
- టికెట్ విషయంపై అధిష్ఠానం పునరాలోచించాలి
- బీఆర్ఎస్ కు, సునీతాలక్ష్మారెడ్డికి రాజిరెడ్డి కోవర్ట్
- మూడు రోజుల్లో నిర్ణయం తీసుకోకుంటే మా కార్యచరణ ప్రకటిస్తాం
- కాంగ్రెస్ నేత గాలి అనిల్ కుమార్

కాంగ్రెస్ పార్టీ కోసం ఏళ్ల తరబడి కష్టపడి పని చేస్తున్న తనకు టికెట్ ఇవ్వకపోవడం బాధకరమని ఆ పార్టీ మెదక్ పార్లమెంట్ ఇన్ చార్జి గాలి అనిల్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రెండో జాబితాలో తనకే టికెట్ వస్తుందని భావించిన గాలి అనిల్ కుమార్ టికెట్ రాకపోవడంతో శనివారం తన అనుచరులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేశానని, తనకు కాకుండా బీఆర్ఎస్ పార్టీకి, సునీతాలక్ష్మారెడ్డికి కోవర్ట్ అయినా ఆవుల రాజిరెడ్డికి టికెట్ కేటాయించడం దారుణమన్నారు. గత ఎన్నికల్లో కూడా తాను పటాన్ చెరు నియోజకవర్గం నుంచి టికెట్ ఆశించానని, అక్కడ కాకుండా నర్సాపూర్ టికెట్ కేటాయిస్తామని చెప్పడంతో, ఇక్కడ పార్టీని అభివృద్ధి చేశానని, నాయకులు, కార్యకర్తలను కలుపుకొని వెళ్లి పార్టీని బలోపేతం చేసినట్టు చెప్పారు. ఇంత చేసినా తనకు టికెట్ కేటాయించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికేనా పార్టీ నిర్ణయం మార్చుకుని మూడురోజుల్లో టికెట్ తనకు కేటాయించకుంటే తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానన్నారు. ఈ కార్యక్రామంలో టీపీసీసీ అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ , రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి , నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ ఇస్సాపూర్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దానంపల్లి సుజాత సత్యం రుస్తుంపేట్ ఎంపీటీసీ లక్ష్మీ అశోక్ కాగజ్ మద్దూర్ సర్పంచ్ శివకుమార్ కిషన్ ఉపసర్పంచ్ మద్దూర్, హత్నూర మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కరే కృష్ణ ముదిరాజ్ హత్నూర మండల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ దానంపల్లి సత్యం నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుఱ్రాల మల్లేశం నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఉదయ్ కుమార్ వెల్దుర్తి మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి నర్సాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవి సింగ్ అజ్మత్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సందీప్ చార్ల యూత్ కాంగ్రెస్ తలారి ప్రసాద్ ఎన్ఎస్యుఐ నియోజకవర్గం అధ్యక్షులు చార్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.





# పీర్జాదీగూడలో జోరుగా 'కాంగ్రెస్ పార్టీ' ప్రచారం

- 9,10,21 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలపై విస్తృత ప్రచారం
- పూర్తికాని ఎస్ ఎన్ డి పి పనులే బిఆర్ఎస్ వైఫల్యానికి నిదర్శనం.
- కాంగ్రెస్ పార్టీతోనే పీర్జాదిగూడ అభివృద్ధి సాధ్యం
- తుంగతుర్తి రవి,పీర్జాదిగూడ అధ్యక్షుడు.

**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించేందుకు పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని 9,10,21వ డివిజన్ డివిజన్లలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ ప్రజలలో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు మద్దతు పెరుగుతుందని,అటు కెసిఆర్ ఇటు మంత్రి మల్లారెడ్డి పాలనలో ప్రజలు విసుకు చెందారని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలకు ప్రజల నుండి అనూహ్యస్పందన రావడం చాలా సంతోషకరమని అన్నారు. ముఖ్యంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో 'పేరు గొప్ప ఊరు దిబ్బ'అన్న చందంగా పాలకవర్గం అభివృద్ధిలో నంబర్ వన్ అంటూ సొంత డబ్బా కొట్టుకోవడం తప్ప చేసింది ఏమీ లేదని,మూడు సంవత్సరాలు కావస్తున్న 110 కోట్ల రూపాయలతో ప్రారంభించిన ఎస్ ఎన్ డి పి పనులు "ఎక్కడ వేసిన గొంగడి అక్కడే" అన్నట్టు లోతట్టు కాలనీలో ప్రజలు అవస్థలు ఇంకా తీరని లేదు కొద్దిపాటి వర్షాలకే కాలనీలు చెరువులను తలపిస్తూ ప్రజాజీవనం అస్తవ్యస్తమవుతుంది, వరదలలో ఎంతోమందికి ఆస్తి నష్టం సంభవించిన కార్పొరేషన్ నుండి ఎలాంటి సహాయ సహకారాలు అందకపోవడం చాలా బాధాకరం,ఆయా కాలనీలలో పూర్తికాని డ్రైనేజీలు, అసంపూర్తిగా మిగిలిన సిసి రోడ్లతో ప్రజలు నిత్యం ఎన్నో అవస్థలు పడుతున్నారని,ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ నిత్యం పోరాడుతుందని, అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పబోతున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యం అని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని తుంగతుర్తి రవి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ,ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి,టీ,ఎస్, ఓ,బీ,సీ సెల్ కోఆర్డినేటర్ లోడే పవన్ గౌడ్, స్టేట్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ మోహన్, మేడ్చల్ లీగల్ సెల్ చైర్మన్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎండి మాజార్,వర్కింగ్ ప్రెసిడెంట్స్ ముదిగొండ రమేష్,రంజిత్ రెడ్డి, అధికార ప్రతినిధి కవిడ కుమార్,కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీకాంత్,మేడిపల్లి మండల ఓ,బీ,సీ సెల్ చైర్మన్ ఎర్ర ఐలేష్ యాదవ్,సీనియర్ నాయకులు, జంగా చారి, పాలడుగు సురేందర్ రెడ్డి, కేశవనాథం గౌడ్,మహేందర్ రెడ్డి, దసేందర్ రెడ్డి,బండిరాళ్ల భాస్కర్, ననబోలు రాజశేఖర్ రెడ్డి,జోగు సోమన్న,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొడిగె ఉదయ్ రాజ్ గౌడ్,మహిళా అధ్యక్షురాలు శ్రీలత భద్ర నాయక్, పీర్జధిగుడ ఓ,బీ,సీ సెల్ అధ్యక్షులు రంగన్న గౌడ్, జలగం శరత్ గౌడ్ ,నందితగౌడ్,మహేష్,సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



# మాధవ్ కు మతి భ్రమించింది

- ఆయనకు ఎపి ప్రభుత్వం వైద్యం చేయించాలి
- వల్లారపు శ్రీనివాస్ కుమార్

సికింద్రాబాద్, విశాలభారతి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైఎస్ఆర్సీపీ ఎంపి గోరంట్ల మాధవ్ కి మతి భ్రమించిందనీ ఆయనను మెంటల్ హాస్పిటల్ లో వైద్యులకు చూపించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ ఇంఛార్జ్ వల్లారపు శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఇటీవల కాలంలో ఆయన ప్రవర్తిస్తున్న తీరు ప్రజా స్వామ్యానికే మాయని మచ్చలా ఉన్నాయని అన్నారు. గోరంట్ల మాధవ్ ఇప్పటి కైనా తన తీరు మార్చుకోక పోతే తెలుగు దేశం పార్టీ తగిన బుద్ధి చెపుతుందని శనివారం బౌద్ధనగర్ లో తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హెచ్చరించారు. చంద్ర బాబు ని విమర్శించే స్థాయి ఆయనకు లేదన్న విషయం తెలుసుకోవాలని అన్నారు.నిజాయితీకి సంకెళ్లు వేసి నేటికి 50 రోజులు అయినా కూడా ఎలాంటి ఆధారం చూపలేక పోయారు. మరి అటువంటప్పుడు చంద్ర బాబు జైల్లో ఎందుకుండాలి అని ప్రశ్నించారు.కార్యక్రమంలో పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

# కేరళ సెంట్రల్ యూనివర్సిటీ వీసీ హెచ్ వి మృతి

- ఓయూ అభివృద్ధి కి విశేష సేవలు
- ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రో.లింబాద్రి



**సికింద్రాబాద్, విశాలభారతి:** కేరళ కాసర్గోడ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రస్తుత వీసీ, ఓయూ విశ్రాంత అధ్యాపకులైన ప్రొ. హరిపురం వెంకటేశ్వర్లు శనివారం తెల్లవారుజామున నగరంలో ఒక ప్రవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.తార్నాకలోని అయిన నివాసంలో పలువురు అయిన మృతదేహానికి నివాళులు అర్పించారు. విద్యారంగానికి తీరని లోటని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రో.ఆర్.లింబాద్రి, ఓయూ వీసీ ప్రొ. రవీందర్, రిజిస్ట్రార్ ప్రొ. పి. లక్ష్మీ నారాయణ, కామర్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రో.శ్రీరాములు అన్నారు. 2020 ఆగస్టు 14 నుంచి కాసర్గోడ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వీసీగా పనిచేస్తున్న ప్రొ. వెంకటేశ్వర్లు కాసర్గోడ్కు వీసీగా వెళ్లడానికి ముందు ఓయూ కామర్స్ విభాగంలో సుదీర్ఘకాలం పాటు సేవలు అందించారు ప్రొ హెచ్. వెంకటేశ్వర్లు. 2019 జూన్లో ఆయన ఓయూ నుంచి పదవీ విరమణ చేశారు. ఆయన మరణవార్తతో కుటుంబ సభ్యులంతా కన్నీటి పర్యంతమయ్యారు. గతంలో విభాగం హెడ్, బిఓఎస్ గా, ప్రిన్సిపాల్, డీన్ గా, దూరవిద్య కేంద్రం డైరెక్టర్ గా, సెంటినరి ఉత్సవ కమిటీ చైర్మన్ గా విశేషం గా సేవాలు అందించారు. మాజీ వీసీలు ప్రో.రామచంద్రము, సత్యనారాయణ, పియు వీసీ ప్రో.రాథోడ్, ప్రొ.గోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ రవి కుమార్,అప్పారావు, చెన్నప్ప, ఫ్యాట్రిక్, రిజిస్ట్రార్లు, ప్రొఫెసర్లు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, నివాళుల అనంతరం ఆయన అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. పూర్తి పేరు హెచ్ వెంకటేశ్వర్లు అయినా ప్రొఫెసర్ హెచ్వీగానే ఆయన సుపరిచితులయ్యారు. ప్రొ. హెచ్వీ. ఆలిండియా కామర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా గతంలో ఆయన పని చేశారు. తెలంగాణలోని కామర్స్ అధ్యాపకులు అందర్నీ ఒక్కచోటకు చేర్చడానికి కృషి చేసి తెలంగాణ కామర్స్ అసోసియేషన్ను ఏర్పాటు చేశారు. 40 మందికి పైగా ఆయన ఆధ్వర్యంలో పీహెచ్డీలు పూర్తి చేసుకుని డాక్టరేట్లు అందుకున్నారు.

# బోడుప్పల్ కార్పొరేషన్ కెమిస్ట్రీ & డ్రగ్గిస్ట్(ఫార్మసీ) అధ్యక్షుడిగా రచ్చ కిషన్ ఏకగ్రీవ ఎన్నిక..




**బోడుప్పల్ ,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన బోడుప్పల్ కార్పొరేషన్ కెమిస్ట్రీ & డ్రగ్గిస్ట్(ఫార్మసీ) అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా కెమిస్ట్రీ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు G.వేణుగోపాల్ శర్మ & జనరల్ సెక్రెటరీ L. తిరుమలరెడ్డి & ట్రెజరర్ B.నాగరాజు, ఉప్పల్ జనరల్ సెక్రెటరీ B.అశోక్ గుప్తా, పాల్గొనడం జరిగినది. బోడుప్పల్ కార్పొరేషన్ కెమిస్ట్రీ & డ్రగ్గిస్ట్(ఫార్మసీ) అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. అధ్యక్షుడిగా రచ్చ కిషన్, జనరల్ సెక్రెటరీ మల్లారెడ్డి, ట్రెజరర్ జి ఉపేందర్, గౌరవ అధ్యక్షులుగా సిద్ధి.రాజేందర్ మరియు ఈసీ మెంబర్స్ భాస్కర్, రవికుమార్, శ్రీకాంత్ రెడ్డి, డి వెంకట్, ఉపేందర్, శ్రీధర్, శ్రీనివాస్, రాజేష్, బి వరుణ్, వెంకట్ లను ఎన్నుకోవడం జరిగింది.



# బీసీ సీఎం ప్రకటించడం పట్ల హర్షం

**వ్యక్తం చేసిన కౌన్సిలర్ హంసరాణి కృష్ణ గౌడ్**

**మేడ్చల్ విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా బీసీ వర్గానికి ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కౌన్సిలర్ హంసరాణి కృష్ణగౌడ్. ఈ సందర్భంగా గుండ్లపోచంపల్లి కౌన్సిలర్ మాట్లాడుతూ సబ్బండ వర్ణాల ప్రజల పోరాటం మరీ ముఖ్యంగా బలహీన వర్గాల వారి పోరాటంతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో గత రెండు ప్రభుత్వాల హయాంలో బలహీన వర్గాల బిడ్డలకు జరిగిన అన్యాయాన్ని గుర్తించి నిన్న సూర్యాపేటలో జరిగిన సభలో బీసీ బిడ్డను కాబోయే ముఖ్యమంత్రి గా బీసీని ప్రకటించిన సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంబరాల్లో బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్, బిజెపి జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డా.లక్ష్మణ్, ఓబిసి మోర్చ అధ్యక్షులు అలే భాస్కర్ అన్నతో కలిసి మిఠాయిలు పంచుకోని సంబురాలు జరుపుకోవడం జరిగిందిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, గుండ్ల ఆంజనేయులు గౌడ్, జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు మరియు పోచారం మున్సిపల్ కౌన్సిలర్ గొంగల్ల మహేష్, సముద్రాల కృష్ణ గౌడ్ మరియు ఇతర సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రచారంలో దూసుకెళ్తున్న గులాబీ శ్రేణులు

**బోడుప్పల్,విశాల భారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ నాలుగు మరియు 17వ డివిజన్ డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం అభ్యర్థి చామకూర మల్లారెడ్డి గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ రెండు డివిజన్ లో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి. బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి . పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ. నాలుగో డివిజన్ ఇంచార్జ్ జరిగి రమేష్ యాదవ్ 17 డివిజన్ ఇంచార్జ్ ఏనుగు ప్రతాప్ రెడ్డి. నాలుగో డివిజన్ పార్టీ అధ్యక్షులు గణేష్ 17 వ పార్టీ ప్రెసిడెంట్ కూరాకుల ఉప్పలయ్య తాల్క ఉప్పరి విజయ్ మైసగుల్లా శ్రీకాంత్ మరియు మహిళలు నాయకులు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.



# ప్రతి ఇంటికి బిఆర్ఎస్ సంక్షేమ పథకాలు

**భాస్కర్ యాదవ్**

**మేడ్చల్ ,విశాలభారతి:** మేడ్చల్ మున్సిపాలిటి పరిధిలోని 8వ వార్డులో బూత్ కమిటీని శనివారం మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్ అధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసిఆర్ పాలనలో రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ఇంటింటికీ చేరాయని అన్నారు. పార్టీ గెలుపుకై ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్య నారాయణ, నాయకులు విజయ రావు, రమేష్, సంతోష్, శంకర్, చింటు, సంజీవ, శ్రావణ్ గౌడ్, యూసెఫ్, రాము,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల మోసపూరిత మాటలు నమ్మొద్దు

- **తెలంగాణ ప్రజల దమ్ము ఏంటో వారికి రుచి చూపాలే.**
- **షాద్ నగర్ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్య యాదవ్.**






**షాద్ నగర్ ,విశాలభారతి:** ఎన్నికలవేళ మనను కల్లబొల్లి మాటలతో మోసం చేసేందుకు వచ్చే ప్రతిపక్షాలను నమ్మి మోసపోవద్దని, తెలంగాణ ప్రజల దమ్ము ఏంటో వారికి ఈ ఎన్నికలలో రుచి చూపించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, అంజయ్య యాదవ్ అన్నారు.శనివారం షాద్నగర్ నియోజకవర్గం మేళ్లగూడ,వెంకన్నగూడ, కొండన్నగూడ,బుచ్చిగూడ గ్రామాలలో అంజయ్యయాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో యువత, మహిళలు పెద్ద ఎత్తున ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో విపక్షాల మాటలు నమ్మితే తెలంగాణ మళ్లీ అంధకారం అవుతుందని, సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు.సబ్బండ వర్గాల అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఫలాలు గడపగడపకు చేరుతున్నాయని ఆయన అన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి తెలంగాణను తెచ్చుకున్నామని, మళ్లీ అలాంటి తెలంగాణ అభివృద్ధి కంటకుల చేతిలో పెట్టి మోసపోదామా అని ఆయన ప్రశ్నించారు. షాద్నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచానని అలాంటి తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు. అటు రాష్ట్రంలో ఇటు నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# మత సామరస్యానికి ప్రతీక గ్యార్వి ఉత్సవం

**ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మత సామరస్యానికి ప్రతీక గ్యార్వీ ఉత్సవం అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ అన్నారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ లో శనివారం జరిగిన గ్యార్వి షరీఫ్ ముబారక్ ఉత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ప్రార్దనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా గ్యార్వి షరీఫ్ ను అందరూ,కలిసి సామరస్యంగా జరుపుకునే వేడుకని,ఎంతో పవిత్రంగా కొలిచే గ్యార్వి షరీఫ్ ఉత్సవం ను భక్తి శ్రద్ధలతో,శాంతి యుతంగా జరుపుకోవాలని కోరారు.ఈ మేరకు ముస్లిం సోదరులను ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రవీందర్ ముదిరాజు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్,నర్సింహ సాగర్, రామరాజు,గణపతి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# శిల్పారామంలో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం తాండవ ఆర్ట్స్ కూచిపూడి డాన్స్ అకాడమీ గురువు మధుసూదన్ తన శిష్య బృందంచే ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన వీక్షకులను ఎంతగానో అలరించాయి. అందులో భాగంగా తాండవ నృత్యకారి, శివాష్టకం, భామాకలాపం, జయదేవ అష్టపది, గజవదన బేదువే, శివరంజని తిల్లాన, ఆధ్యాత్మ రామాయణ కీర్తన, ఆనంద తాండవం, జయము జయము లలితకలవానికి, దేవదేవం భజే, మరకత మణిమయ మొదలైన అంశాలను మధుసూదన్, అద్వైత, వైష్ణవి, సాత్విక, రిత్విక, శుక్లాచారి, సునీతలు ప్రదర్శించి మెప్పించారు.

# బీజేపీ బీసీ సీఎం ప్రకటన హర్షణీయం

**పాతూరి సుధాకర్ రెడ్డి**



**మేడ్చల్,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల బహిరంగ సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణలో భారతీయ జనతా పార్టీ పూర్తి మెజార్టీని తెలంగాణ ప్రజలు అధికారాన్ని అప్పగించడం ద్వారా బీసీ ముఖ్యమంత్రిని చేస్తానని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బిజెపి రాష్ట్ర నాయకులు పాతురి సుధాకర్ రెడ్డి తెలిపారు. స్వతంత్రం వచ్చిన తర్వాత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని ఇంతవరకు కాంగ్రెస్, టిడిపి, బీఆర్ఎస్ రాజకీయ పార్టీలు ప్రకటించలేదని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డక ఎన్నికల వాగ్దానంలో బీఆర్ఎస్ పార్టీ దళితుని ముఖ్యమంత్రి చేస్తానని మోసగించిన కెసిఆర్ బీఆర్ఎస్ పార్టీలు. రాష్ట్రంలో బీసీలు దళితులు అత్యధిక జనాభా ఉండడం తెలంగాణ ఉద్యమంలో బడుగు బలహీన వర్గాల యువకులు ఎంతోమంది బలి అయ్యారని తెలంగాణ లో బడుగు బలహీన వర్గాలకు అధికారం కావాలనే ఆకాంక్షను నెరవేర్చే దిశగా భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తేవాలని పిలుపునిస్తున్నాం అన్నారు. 1980 నుండి భారతీయ జనతా పార్టీ నాయకత్వం టైగర్ నరేంద్ర, బంగారు లక్ష్మణ్ , కె. లక్ష్మణ్, బండి సంజయ్ నాయకత్వం వహించారు అని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాం అన్నారు. భారతీయ జనతా పార్టీ సబ్కా సాత్ సబ్కా వికాస్ అధికార్ అనే లక్ష్యంతో పనిచేస్తుందని కెసిఆర్ అవినీతి అక్రమాల పాలన భూస్థాపితం చేయాలంటే కేవలం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యం కావున తెలంగాణ ప్రజలు అత్యధిక మెజార్టీతో బిజెపిని అన్ని అసెంబ్లీ స్థానాల్లో గెలిపించాలని కోరుతున్నాం అన్నారు.





# సెంచరీ కొట్టడమే లక్ష్యం

- **రైతుబంధు వద్దన్నా కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలి**
- **బీజేపి బీసీలను ముఖ్యమంత్రి చేస్తామనడం సిగ్గుచేటు**
- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో చేరికలు.**



**పటాన్ చెరువిశాలభారతి :** స్వరాష్ట్రంలో సబ్బండ వర్గాలకు భరోసాను అందిస్తూ.. ప్రతి పేదవాడి ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ఇంట్లో సంక్షేమం ఇంటి ముంగిట అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న సీఎం కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీ ప్రజలు నిండు మనస్సుతో ఆశీర్వదించి రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో మన విజయాన్ని అందించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ పటాన్ చెరు మండల విస్తృతస్థాయి సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్ది కాలంలో ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ప్రతి హామీని నెరవేర్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీకి దక్కిందని తెలిపారు. కులం మతం ప్రాంతం పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంతో పాటు వారి జీవితాల్లో నవ శకాన్ని ఆరంభించామని తెలిపారు. ప్రతిపక్షాలు ఏ మోహం పెట్టుకుని ప్రజలను ఓట్లను అడిగేందుకు వస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమ కోసం ఏ కార్యక్రమం చేపట్టిన వివిధ కారణాలతో అడ్డు తలుగుతు ప్రగతిని అడ్డుకుంటున్నారని విమర్శించారు.

**కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో చేరికలు..**

పటాన్ చెరు మండలం ముత్తంగి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రశాంత్, గౌతమ్, తదితరులు తమ మిత్రబృందంతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మాశ్రీ వేణుగోపాల్ రెడ్డి, జడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాండు, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, గ్రామ కమిటీల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ లో చేరిన సింగిల్ విండో డైరెక్టర్ లక్ష్మి..**

గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, సింగిల్ విండో డైరెక్టర్ లక్ష్మి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి విజయానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ రాఘవేంద్ర రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# అంజయ్య ఏమిటో షాద్ నగర్ ప్రజలకు తెలుసు

- **అబద్దాలతో గెలుస్తామనుకోవడం పొరపాటు.**
- **దమ్ముంటే ఆయనపై చేసిన కబ్జా ఆరోపణలు నిరూపించాలి.**
- **విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు.**



**షాద్ నగర్,విశాలభారతి:** షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఏమిటో నియోజకవర్గ ప్రజలకు తెలుసునని అలాంటి ఆయన, ఆయన కుటుంబంపై భూకబ్జా ఆరోపణలు చేస్తున్న ప్రతిపక్షాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. శనివారం కేశంపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీపీ రవీందర్ యాదవ్ సంగెం గ్రామంలోని 176 సర్వే నెంబర్ లో పది ఎకరాల భూమిని కబ్జా చేశారంటూ కొంతమంది ప్రసారమాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని అలాంటివారికి దమ్ముంటే నిజాలు నిరూపించాలని ఆయన సవాలు విసిరారు.తప్పుడు ఆరోపణలు చేస్తే బిఆర్ఎస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని అలాంటి వారికి బుద్ధి చెప్పడం ఖాయమని ఆయన అన్నారు.

ప్రజాక్షేత్రంలో ఎమ్మెల్యేను ఎదుర్కోలేక అసత్యప్రచారానికి దిగారని మీ ఆటలు సాగవన్నారు. అబద్దాలతో ఎన్నికలలో గెలవాలనుకోవడం అవివేకమని, ప్రజలకు ఎవరేమిటో తెలుసన్నారు.అదేవిధంగా అదే గ్రామానికి చెందిన యెన్నం ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ 176 సర్వేనెంబర్ లోని పొలం మా కుటుంబానికి చెందినదేనని, ఆస్తుల పంపకాల్లో అధిక వాటా కోసం కొంతమంది ప్రయత్నించడమే కాక అనవసరంగా కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్ పై అసత్య ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని ఆయన వాపోయారు.తాతల నుండి వంశపారంపర్యంగా తమకు రావలసిన ఆస్తిని తాము అమ్ముకున్నట్లు, అయితే అధిక వాటా కోసం పరితపిస్తున్న కొందరు ఇలా లేని పోనివి సృష్టిస్తున్నారన్నారు. 176 సర్వే నెంబర్ లో మేమే ఆ పొలం అమ్మినామని స్పష్టం చేశారు.మా కుటుంబ ఆస్తుల విషయాల్లో ఇతరులు తలదూర్చవద్దని మీ పని మీరు చూసుకుంటే మంచిదని యెన్నం ప్రశాంత్ రెడ్డి మీడియా ముఖంగా హెచ్చరించారు.ఈ సమావేశంలో నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్, నారాయణ రెడ్డి, జగదీశ్వర్ గౌడ్,అంజిరెడ్డి, వెంకట్ రెడ్డి,నవీన్ కుమార్,శ్రీశైలం గౌడ్,జమాల్ ఖాన్,యాదగిరిరావు,తిరుమల్ రెడ్డిశ్రీనివాస్, జగన్ నాయక్,ప్రభాకర్ రెడ్డి,యారం శేఖర్ రెడ్డి, బాల్ రాజ్ గౌడ్,రాజు,సాజిద్, యాదయ్య,శేఖర్ పంతులు,సీమల శ్రీనివాస్, రాఘవేందర్,రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# త్యాగాలకు నిలువెత్తు నిదర్శనం మద్ది కాయల ఓంకార్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ చూపిన బాటలో ఎంసిపిఐ యూ పార్టీ పిలుపునిచ్చింది. మియాపూర్ డివిజన్ పరిధిలోని ఓంకార్ నగర్ లో గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సభ్యురాలు బి.విమల అధ్యక్షతన ఎంసిపిఐ యు వ్యవస్థాపక నేత, మాజీ శాసనసభ్యులు,వీర తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 15వ వర్ధంతి సందర్భంగా మనువాదం రాజ్యాంగం అనే అంశంపై అక్టోబర్ 17 నుండి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంలోనే శనివారం ఓంకార్ నగర్ లో గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ పార్టీ శ్రేణులతో కలసి అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగాఎంసీపీఐయు గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి,శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కామ్రేడ్ తుడుం అనిల్ కుమార్ మాట్లాడుతూ మద్ది కాయల ఓంకార్ లాంటి త్యాగధనుల ఆదర్శాలను పునికిపించుకొని కష్టజీవుల రాజ్యం కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. సమాజం మారాలంటే కుల వ్యవస్థ అడ్డుగా ఉందన్నారు.సామాజిక న్యాయమే పరిష్కారమని,వర్గ వ్యవస్థలో భాగమే కుల వ్యవస్థ అని మద్దికాయాల ఓంకార్ బలంగా నమ్మారు. ఆయన చూపిన బాటలోనే సామాజిక న్యాయస్థాపననే ధ్యేయంగా బహుజన లెఫ్ట్ ఫ్రంట్ స్థాపన జరిగిందన్నారు. ఓంకార్ ఆనాడు గ్రామాలలో భూస్వాములు,నాటి నైజాం పరిపాలనలో ఖాసీం రజ్వీ సేనలు సాగిస్తున్న దోపిడీ,వెట్టి చాకిరి,బానిసత్వానికి మహిళలపై సాగిస్తున్న దారుణ ఆ కృత్యాలను వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తు చేశారు.నర్సంపేట నుంచి ఐదుసార్లు శాసనసభ సభ్యునిగా గెలుపొంది, బడుగు బలహీన,పీడిత ప్రజల ప్రతిపక్ష నేతగా ఆదర్శమైన పాత్ర పోషించి చరిత్రలో దిక్సూచిగా నిలబడ్డారన్నారు. ఇప్పటికి బూర్జువ పార్టీల నేతలు సైతం ఓంకార్ పేరు ప్రస్తావిస్తున్నారంటే ఆయన గొప్పతనం ఏంటో అర్థమవుతుందన్నారు. బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బలపరిచిన ఎంసిపిఐ యు పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో ఓంకార్ ఆశయ సాధనకు కృషి చేసే అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లోగ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్, కార్యదర్శి వర్గ సభ్యులు తాండ్ర కళావతి, కుంభం సుకన్య, వి తుకారాం నాయక్,మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇ. దశరథ్ నాయక్, సహాయ కార్యదర్శి పల్లె మురళి,డివిజన్ సభ్యులు జి శివాని,జి.లలిత,బి. అరుణ, ఇషాక్,జంగయ్య,ఓంకార్ బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.




# బీసీలకు పెద్దపీట, దొరల పాలనకు చరమగీతం

- **బీసీ ముఖ్యమంత్రి ప్రకటన హర్షణీయం**
- **ప్రధాని మోదీ చిత్రపటానికి బీజేపీ శ్రేణుల పాలాభిషేకం**

**షాద్ నగర్విశాలభారతి:** బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి అవుతారని సూర్యాపేట సభలో అమీత్ షా ప్రకటన చేయడం పట్ల భారతీయ జనతా పార్టీ నేతలు సంబరాలు చేసుకున్నారు. ఇందులో భాగంగా శనివారం షాద్నగర్ పట్టణ ముఖ్య కూడలిలో,కేశంపేట మండలంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నాటినుండి బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికార సాధన పూర్తి స్థాయిలో దక్కలేదన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ హయాంలో అందరికీ సముచిత న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకుని బడుగులు రాజాధికారాన్ని సొంతం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, దేపల్లి అశోక్ గౌడ్, కర్రెడ్ల నరేందర్ రెడ్డి,నర్సింహా యాదవ్,మల్చలం మురళి, వంశీ, రుషికేశ్ , చెట్ల వెంకటేష్ తో పాటు పెద్ద ఎత్తున బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

విశాలభారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com





ELANGANA PRADESH CONGRESS COMMITTEE
ANDHI BHAVAN, Hyderabad-500001, Phone : 040-24603718, 040-24602484, Fax : 040-24602383
ALREDDY RANGA REDDY
Ex.M.L.A.
ce-President
Cell: 9397892777

# పీఏసీఎస్ మాజీ డైరక్టర్ బత్తుల నిరంజన్ రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేత

**అధికారిక ప్రకటన విడుదల చేసిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగా రెడ్డి.**

**విశాలభారతి,ఇబ్రహీంపట్నం:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, పీఏసీఎస్ మాజీ డైరక్టర్ బత్తుల నిరంజన్ రెడ్డిపై సస్పెన్షన్ తొలగించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మంగల్ పల్లి పీఏసీఎస్ మాజీ డైరక్టర్ బత్తుల నిరంజన్ రెడ్డిని 2020లో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ఎన్నికల సమయంలో అనివార్య కారణాలతో పార్టీ నుండి సస్పెండ్ చేశారు. ఈ సస్పెన్సన్ ను ఎత్తివేస్తున్నట్లు శనివారం టీపీసీసీ ఉపాధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగా రెడ్డి ఒక అధికారిక ప్రకటనలో తెలిపారు.

నిరంతరం ప్రజల్లో ఉండి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సాయశక్తుల కృషి చేసే నాయకుడు బత్తుల నిరంజన్ రెడ్డి అని, కాంగ్రెస్ పార్టీ గెలుపునకు పనిచేయాలని ఆయన సూచించారు. సస్పెన్షన్ ఎత్తివేత ప్రకటనతో బత్తుల నిరంజన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.



# ఛలో తిరుపతి విజయవంతం చేయండి

**స్వామి హాథీరాం బావాజీ మఠం సంరక్షణకై కృషి.**

**సికింద్రాబాద్,విశాలభారతి:** తిరుపతి లోని శ్రీస్వామి హాథీరాం బావాజీ మఠం సంరక్షణ కోసం నవంబర్ 10న,నిర్వహించనున్న ఛలో తిరుపతి విజయవంతం చేయాలని శ్రీ హాథీరాం బావాజి మఠం పరిరక్షణ కమిటీ నేతలు మాజీ మంత్రి పి.జగన్ నాయక్, అమర్ సింగ్ తిలవాథ్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, అధ్యక్షుడు రాథోడ్ తుకారం, లు అన్నారు.శనివారం సాయంత్రం వారు ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట గిరిజన విద్యార్థులు, అధ్యాపకులు ,ఉద్యోగుల తో కలసి ఛలో తిరుపతి పోస్టర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఈ మఠన్ని కాపాడి అక్కడ 14 కోట్లా బంజారులకు వసతులు కల్పించాలని కోరారు. మఠం నిర్వహణకు ప్రత్యేక మేనేజ్మెంట్ బోర్డ్ ను ఏర్పాటు చేసి దానికి బంజారులను చైర్మన్ గా నియమించాలన్నారు.అక్కడ ఉన్న భూముల పై శ్వేతపత్రం విడుదల చేయాలని, దేశవ్యాప్తంగా 17 రాష్ట్రల్లో ఉన్న బంజారాలు ఛలో తిరుపతి విజయవంతం చేయాలని కోరారు. డా.కరాటే రాజు నాయక్, మోథిలాల్ నాయక్, హనుమంతు నాయక్, హెడ్ ప్రో.చంద్రు నాయక్, రాజ్ గోపాల్, టి.నాయక్,జగన్నాథ్ నాయక్ పాల్గొన్నారు.



# మర్రి రాజశేఖర్ రెడ్డి గెలుపు కోసం ఇంటింట ప్రచారం

**అల్వాల్ విశాలభారతి:** మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి గెలుపు కోసం 134వ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి శనివారం బిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటింటికీ పాదయాత్ర చేస్తు ప్రచారం చేశారు. కారు గుర్తుకే ఓటు వేయాలని భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కాలనీవాసులను శాంతి శ్రీనివాస్ రెడ్డి కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు విఎన్ రాజు, జామ మహేందర్, కృష్ణవేణి, నిర్మల, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# కంటోన్మెంట్ లో గులాబీ పార్టీ ప్రచార జోరు

- డప్పు కొట్టి,ఇస్త్రీ చేసి,మిషన్ కుట్టిన లాస్యనందిత
- 150వ డివిజన్ లో పాదయాత్ర,ప్రచారం
- డప్పు చప్పుల్లతో ధూంధాం ప్రచారం





**కంటోన్మెంట్,విశాలభారతి:** కంటోన్మెంట్ అభివృద్ధి కి శాయ శక్తుల కృషి చేస్తాని బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా 150 డివిజన్ లో పాదయాత్ర చేసి ప్రచారం చేశారు.అందరి అభివృద్ధి కోసం కృషి చేసిన దివంగత నేత సాయన్న వారసురాలిగా మీ ముందుకు వస్తున్నా అంటూ ప్రజలను పలకరించారు. సీఎం కెసిఆర్, మంత్రి కేటీఆర్ ఆశీర్వాదంతో కంటోన్మెంట్ బరిలో నిలిచే అవకాశం లభించడం సంతోషమని తెలిపారు. పాదయాత్రతో జనానికి దగ్గర కావడం తో వారందరు నిండుమనసుతో ఆశీర్వదించారు. ఓటర్లు లాస్యకు వీర తిలకం దిద్దిన తర్వాత, డప్పుల దరువులతో ఢంకా బజాయించి పాదయాత్రను మొదలు పెట్టారు. ప్రజల ఆశీర్వాదం,దివంగత ఎమ్మెల్యే సాయన్న ఆశీస్సులతో భారీ మెజార్టీ తో ఘనవిజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. పాదయాత్ర లో 150వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆకుల రూపహరి తో కలిసి సెకండ్ బజార్, చాపల్ బాయి, కుమ్మరిగూడ, శివాజీ నగర్, కోనేరు వీధిలో ప్రచారం చేశారు. ప్రతి ఇంటికీ తిరుగుతూ, ఓట్లను అభ్యర్థిస్తూ ముందుకు సాగారు. జై బీఆర్ఎస్ నినాదాలు ప్రతిధ్వనిస్తుండగా ధూంధాంగా లాస్య నందిత పాదయాత్ర సాగింది.

ఈ సందర్భంగా లాస్యనందిత మాట్లాడుతూ రాష్ట్రం లో మళ్లీ గెలిచేది బీఆర్ఎస్సేనని జోష్యం చెప్పారు. కంటోన్మెంట్ లో గులాబీజెండాను గెలిపించాలని, ప్రతిపక్షాల మాయమాటలను నమ్మిమోసపోవద్దని సూచించారు. అన్నివర్గాల ప్రజలను కడుపులో పెట్టుకుని కాపాడేది సీఎం కేసీఆర్ ఒక్కడిని స్పష్టం చేశారు.మళ్లీ ఆయనే ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. కంటోన్మెంట్ లో అభివృద్ధి కుంటుపడకుండా ఉండాలంటే కారు జోరు కావాలి అన్నారు. తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని లాస్యనందిత విజ్ఞప్తి చేశారు.పాదయాత్ర లో ప్రభుత్వసంక్షేమ పథకాల పై లాస్యనందిత ప్రత్యేకంగా ముచ్చటించారు. దళితబంధు, బీసీబంధు లాంటి పథకాలిచ్చిన గులాబీ పార్టీ వెన్నంటి ఉంటామని కోరారు.సీనియర్ నాయకులు ఆకుల హరి, నర్సింహ్మ ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకురాలు నివేదితతో పాటు పార్టీ నేతలు చిన్న, అజయ్, శేఖర్, భవాని, అనిత, సువర్ణ, పలువురు సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, మహిళా నేతలు, యువ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తించాలి

- ప్రచార సరళి, ఎన్నికల వ్యయాన్ని నిశితంగా పరిశీలించాలి.
- నోడల్ అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ దిశానిర్దేశం.
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్



**మేడ్చల్, విశాలభారతి:** రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి పనిని జాగ్రత్తగా, పకడ్బందీగా నిర్వహించాలని ఎలాంటి జాప్యం లేకుండా వెంట వెంటనే నివేదికలు, చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు తమ విధులు నిర్వహించాలని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, తో కలిసి జిల్లాలోని శిక్షణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ - ఎంసీసీ), జిల్లా గ్రీవెన్స్ కమిటీ, పోస్టల్ బ్యాలెట్, లా అండ్ ఆర్డర్, మీడియా మానిటరింగ్ (ఎంసీఎంసీ), స్వీప్ అంశాలపై సంబంధిత అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలను భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఒక్కరికి సమానమైన హక్కు కల్పిస్తూ పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల పరిశీలక బృందాలు తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.

జిల్లాలో పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన మేరకు నియోజకవర్గంలో ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్స్, వీడియో సర్వేలెన్స్, వీడియో వ్యూయింగ్ బృందాలను ఏర్పాటు చేసామని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు, అక్రమ నగదు బంగారం ,ఇతర ముఖ్యమైన ఆభరణాలు, ఉచితాల పంపిణీని అరికట్టేందుకు ఈ బృందాలు కట్టుదిట్టంగా విధులు నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులకు సంబంధించి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకొన్నారు. జిల్లాలోని ఎన్నికల కేంద్రాల్లో ఏమైనా పనులు చేపట్టాల్సిన ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అధికారులు తాము చేపడుతున్న కార్యక్రమాల వివరాలు, తదితర అంశాలను సమావేశంలో వివరించారు. అలాగే ఎన్నికలకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఈ ఈ సమావేశంలో జిల్లా నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆశావాహి వర్రి విజయ్ ప్రచారం

**అమ్మవారి దేవాలయాల్లో పూజలు**





**కంటోన్మెంట్,విశాలభారతి:** రాష్ట్రములో బీజేపీ అధికారం లోకి వస్తే అన్ని విధాలుగా అభివృద్ధి సాధ్యమని కంటోన్మెంట్ నియోజకవర్గం బీజేపీ ఆశావాహి వర్రి విజయ్ కుమార్ తెలిపారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా రెండో వార్డ్ లో ప్రచారకార్యక్రమం నిర్వహించారు.స్థానిక ఇందిరమ్మ నగర్ పోచమ్మ టెంపుల్ మరియు బీరప్ప టెంపుల్ లో పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్న అనంతరం ప్రచార పర్వానికి తెరలిపారు.బస్తీలోని ప్రతి ఇంటింటి వెళ్లి బిజెపి జెండాను జండాను, కమలం పువ్వు గుర్తును చూపి ఓట్లు అడిగారు.ప్రధాని మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. అధికార పార్టీ ప్రజలను ఎలా మోసం చేసిందో తెలిపారు.బీఆర్ఎస్ హామీలు ఇచ్చి అమలు చేయడం లో వైఫల్యం చెందిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమం రెండో వార్డ్ అధ్యక్షులు మాదారపు అశోక్ కుమార్ తో పాటు మహిళా అధ్యక్షురాలు మమత, బిజెపి వార్డ్ ఉపాధ్యక్షురాలు రేఖ, ఓబీసీ ఉపాధ్యక్షుడు ప్రశాంత్, OBC మోర్చా అధ్యక్షుడు జై యాదవ్ , బిజెపి వార్డ్ సెక్రటరీ శ్రీ హరి, ఓబీసీ మోర్చా నాయకులు లక్ష్మణ్,BJYM అధ్యక్షుడు శ్యామ్,ఇతరులు కార్యకర్తలు పాల్గొన్నారు